శ్రీ సాయిబాబా ప్రసన్నః
ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు నగరానికి రాక
హైదరాబాద్ పౌరులకు గొప్ప అవకాశం, వీరు ముఖము చూచి అద్భుతముగా భోతవ్యము చెప్పగలరు. జాతకము వ్రాయుట చూచి చెప్పుట లో గొప్ప పేరు గాంచినారు గృహశాంతి గృహబాధ, దుష్టగ్రహ, సర్ప, జన్మ, అష్టగ్రహ శాంతిచేయుటలో వీరికి ప్రత్యేకతకలదు. అతి తేరిన నిపుణులు. వీరి అక్షశక్తి. చేత తన చేతినుండి దైవప్రసాదము విభూతి యివ్వటములో సందేహములేదు. వీరు 28 ఫిబ్రవరి వరకు నగరంలో ఉంటారు.
హోటల్ బృందావనము రూమ్ నెం. 42
టి. లక్ష్మీనరసింహశాస్త్రి, ఫోన్ నెం: 44681 హైదరాబాద్.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 (02060 ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

సంపుటి: 19 సంచిక: 51 ** హైదరాబాదు, శుక్రవారం 25-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

కావలెను
ఏ.సి.ఎన్ పాపులకు సిగరెట్లు అమ్ముటకై స్వంత సైకిళ్ళుగల సేల్స్‌మెన్ కావలెను.
విదేశములకు:
టి. కె. ముదలియార్
తిలక్ రోడ్, హైదరాబాద్.

ఘానాలో సైనికవిప్లవం; నుక్రుమా పదవీభ్రష్టత

మంత్రివర్గం బర్తరఫ్, పార్లమెంటురద్దు పీపుల్స్ పార్టీపై నిషేధం

మద్రాసు ప్రమాణంలో కరువుభత్యం

ఉద్యోగులు కోరుతున్నట్లు, అందుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నట్లు అభిజ్ఞవర్గాల భావన

హైదరాబాదు, ఫిబ్రవరి 24

మేము కేంద్రమిస్తున్న ప్రమాణంలో కరువుభత్యం ఇవ్వమన్నాం; పోనీ సుప్రీంకోర్టు ప్రభుత్వం ఇస్తున్న ప్రమాణంలో ఇచ్చినా సంతృప్తిపడతాం అని యన్.జి.ఓల వర్గాల వారంటున్నారు. సంప్రదింపులకు ఇంకా ద్వారం తెరిచేయున్నది అన్న ముఖ్యమంత్రి ప్రకటనకు ఇది ఉద్యోగుల జవాబని భావించబడుతున్నది.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇప్పుడున్న దానికి యన్.జి.ఓలు కోరుతున్న దానికి ఒక్క కొటిరూపాయలు మాత్రమే తేడా వున్నది. నిటిఅలవెన్సు విషయం వదలివేయగా తేలిన తేడాఇది.

తొలుత మధ్యంతర కరువుభత్యానికి రెండు కోట్ల రూపాయల వరకూ ఇవ్వగలమని అన్నారు. కాని తరువాత దానిని పాలుగుకోట్లకు పెంచారు.

ఉద్యోగులు కోరినట్లు కేంద్రమిస్తున్న ప్రమాణానికి కరువుభత్యం పెంచితే సాలుకు వదకొండున్నరకోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది. ఇపుడు వీరు కోరుతున్నట్లు మద్రాసు ప్రభుత్వము ఇస్తున్న ప్రమాణములో కరువుభత్యము ఇస్తే అయ్యే అదనపు ఖర్చు ఐదుకోట్లకు కొంచెము మించవచ్చు.

కొంతయి రూపాయల జీతముగల ఉద్యోగికి కేంద్రప్రమాణములో ఇస్తే కరువుభత్యం పది రూపాయలవస్తుంది కాని ఉద్యోగులు ఇపుడు ఈస్కేలులో ఉన్న ఉద్యోగికి ఐదు రూపాయలు చాలని అంటున్నారు, రు. 90-149 గ్రేడులోనివారికి ఇవ్వవలసిన వచ్చే రు. 28కు బదులు రు. 15, రు. 150-209 గ్రేడు వారికి రు. 29కి బదులు రు.18; రు 210-850 గ్రేడువారికి రు.42కు బదులు రు.8; ఇస్తే చాలునని యన్ జి వోలు కోరుతున్నారు.

ఉద్యోగులు-ప్రభుత్వ ప్రతినిధుల మధ్య సంప్రదింపులు ఫిబ్రవరి నాయి అన్న తర్వాత కూడా ముఖ్యమంత్రి సంప్రదింపులకు కాము ఇంకా సుముఖముగానే ఉన్నాము అని ప్రకటించటం చూస్తే ఉద్యోగులకోరికలను పానుభూతితో పరిశీలించాలనే వారు భావిస్తున్నట్లు అభిజ్ఞవర్గాల వారను కొంటున్నారు.

ఫిబ్రవరి 28వ తేదీన శాసన సభ సమావేశం జరిగినపుడు ఈవిషయంపై ముఖ్యమంత్రి ముఖ్యప్రకటన చేయవచ్చని కూడా భావించబడుతున్నది

లోటుదారీ బడ్జెటు విధానం తప్పలేదు

ఆర్థిక సర్వేపత్రంలో

శ్రీ శచీంద్ర చౌదరి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

వర్తమానారిక సంవత్సరపు బడ్జెటులో లోటుదారీ బడ్జెటు విధానాన్ని అనుసరించారాదని కేంద్రప్రభుత్వము ఎంతకృషిచేసినా ఫలించలేదని పార్లమెంటులో అర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి తాను ప్రతిపాదించిన ఆర్థిక సర్వేపత్రంలో అంగీకరించారు-

కిందటేడు మాజీ అర్థికమంత్రి శ్రీ టి-టి-కె- స్వల్పంగా మిగులు బడ్జెటు ప్రవేశపెట్టినప్పటికీ అనేక కారణాల వల్ల లోటుదారీ బడ్జెటు విధాన తప్పనిసరిఅయిందని శ్రీ చౌదరి పేర్కొన్నారు- రక్షణవ్యయం పెరుగుదల, కరువుభత్యం పెంపుదల, దిగుమతి నిర్బంధాలవల్ల ఆదాయం తగ్గుదల, అధికోత్పత్తిరంగంలో నత్తనడక, కొన్నిరాష్ట్రాలలోటు బడ్జెట్లు ఇందుకు కారణాలని ఆయన వివరించారు.

....

బాహుదా రిజర్వాయర్ ప్రాజెక్టు

ఏ.పి-సి-సి. అధ్యక్షులచే శంకుస్థాపన

తిరుపతి ఫిబ్రవరి 24

ఆంధ్ర, మైసూర్, మద్రాస్ రాష్ట్రాలలో ఎప్పుడూ కాటవాసికి గురిఅయ్యే ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి వచ్చేనెలలో సమావేశము కానున్న మూడురాష్ట్రాల ముఖ్యమంత్రులు సమష్టి కార్యక్రమాన్ని నిర్ధంచేశారు ఈ కార్యక్రమాన్ని తీసుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్లానింగ్ కమిషన్‌తో సంప్రదించగలరు

బాహుదా రిజర్వాయర్ ప్రాజెక్టు శంకుస్థాపనోత్సవ కార్యక్రమములో ముఖ్యమంత్రి ఈ సమాచారాన్ని తెలిపారు. రు.81 లక్షలతో నిర్మింపబడే ఈ ప్రాజెక్టుకింద 8వేలఎకరాలకు నేత్రవు నీరు లభిస్తుంది- శీఘ్రతముగా కాటక నివారణకై రు.250 కోట్లన్నా కావాలన్నారు ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టుకు ఎ.పి-సి-సి- అధ్యక్షులు తిమ్మారెడ్డి శంకుస్థాపన చేశారు.

కర్నల్ కొటోకా ప్రకటన

లాగోస్, ఫిబ్రవరి 24

ఘానాలో నేటిఉదయం ఆకస్మిక సైనికవిప్లవం చెలరేగి ప్రెసిడెంట్ క్వామెనుక్రుమాను పదవిచ్యుతుడ్నిచేస్తూ ఒక సైనిక కర్నల్ అధికారాన్ని హస్తగతం చేసుకున్నాడు- నుక్రుమా పెకింగ్‌కు చేరుకునేలోగా ఈ ఆకస్మిక సంఘటన జరిగింది.

ఘానా పార్లమెంటు రద్దుచేయబడిందని, నుక్రుమా మంత్రివర్గం బర్తరఫ్‌చేస్తూ, కన్వెన్షన్ పీపుల్ పార్టీని నిషేధిస్తున్నామని ఉదయమే వెలువడిన రేడియో ప్రకటన పేర్కొంటున్నది.

ప్రెసిడెంటు నుక్రుమా ఆఫ్రికా మహానాయకుడని, మహా రక్షకుడని స్వాతంత్ర్య దేశము ఘానాలో ప్రజలు వేనోళ్ళ పొగడేవారు, ఒకనియంతగా ఘానా సర్వాధికారాన్ని చేపట్టిన నుక్రుమా ప్రభుత్వాన్ని కూలదోస్తున్నామని నేటిఉదయము 6 గంటలకు సైనిక కర్నల్ రేడియోలో ప్రకటించాడు.

ఆఫ్రికా పశ్చిమ తీర ప్రాంతములో వున్న పూర్వపు బ్రిటిషు గోల్డుకోస్టు కాలనీఅయిన ఘానా దేశములో ఉదయమే సైనికవిప్లవముతో పోలీసులు కూడా చేయికలిపారని అక్కారా నుండి వార్తలువస్తున్నాయి. తిరుగుబాటుదారులు వెంటనే అక్కారా విమానాశ్రయాన్ని, రేడియో కేంద్రాన్ని ఇతర సమాచార కీలక సంబంధాలను స్వాధీనం చేసుకున్నారు.

నిర్ధారణగా తెలియని వార్తలు ఈ తిరుగుబాటుకు లెఫ్టినెంటు కర్నల్ యోసుక్ వాయకత్వము వహించాడని వెల్లడిస్తున్నాయి. అధికారాన్ని హస్తగతం చేసుకుంటున్నామని రేడియోలో ప్రవచనంగా ప్రకటించిన సైనికాధికారి లెఫ్టినెంటు కర్నల్ ఈ-కె-టోటోకా ఘానాసైన్యములో సెకండు ఇన్‌ఫ్యాంట్రి బ్రిగేడుకు చెందినవాడు-ఈకర్నల్ రేడియోలో ప్రసంగిస్తూ ఘానా పార్లమెంటు రద్దు కావించబడిందని, ప్రెసిడెంటు, ఆతని మంత్రులందరు బర్తరఫ్ చేయబడినారని, నుక్రుమా రాజకీయపార్టీ కన్వెన్షన్- పీపుల్స్ పార్టీ కూడా నిషేధించబడిందని పేర్కొన్నాడు- నుక్రుమా కల్పనలన్నీకూడా భగ్నం కావించబడినాయని ఆ అధికారి అభివర్ణించాడు-

ప్రెసిడెంటు అంగరక్షక దళానికి చెందిన వివిధ అధికారులందరు వెంటనే ఆయుధాలను అప్పగించని పక్షములో పోరాటానికి సిద్ధముగా వుండాలని తిరుగుబాటు నాయకులు ఆజ్ఞాపించారు-

ఘానాప్రజలు కన్వెన్షన్ పీపుల్స్ పార్టీకిచెందిన నాయకులని, అధికారులను సందర్శించి అరెస్టు చేయవలసిందని రేడియో ప్రకటన విజ్ఞప్తి చేసింది-

అక్కారా విమానాశ్రయములో ప్రత్యేక అనుమతిలేకుండా విమానాలు దిగకూడదనికూడా ఆజ్ఞలు జారీచేయబడినాయి-

నుక్రుమా (56సం-లు) సమతగా రాజకీయాలను ప్రారంభించి నియంతగా పరిణమించి తన విరోధుల నందరిని విచారణలేకుండానే జైళ్ళకుపంపి వారిపై అనేక అత్యాచారాలు జరిగాయి-చాలా కాలం పర్యటనలు జరిగాయి-చాలా కాలం వరకు హత్యాభయంతో నుక్రుమా ఎన్నో జాగ్రత్తలు పడేవాడు-

నుక్రుమా రిక్రిస్టు సోషలిస్టుగా ఆఫ్రికా ఖండాన్ని ఐక్యంచేసే కేంద్రప్రభుత్వాన్ని స్థాపించాలని కలలుకనేవాడు-

ఘానావిప్లవం ఆఫ్రికాలో ఇటీవలి కాలంనుండి తిరుగుబాటు, రక్తపాతముతో వస్తున్న పరిణామాల్లో ఒకటి- ఇతకుపూర్వం గతసంవత్సరమే ఆఫ్రికాలోని అల్జీరియా, బురుండి, కాంగో, దోహమె, సెంట్రల్ ఆఫ్రికన్‌రిపబ్లిక్ నైజీరియా దేశాలలో సైనిక విప్లవం వచ్చింది.

ప్రెసిడెంటు నుక్రుమా గత సోమవారము అక్కారా నుండి బయలుదేరి హనోయ్‌కు వెడుతున్నారు-లోపలో పాకిస్తాన్, బర్మా, భారత తదితర దేశాల నాయకులతో ఆయన చర్చలు జరిపాడు-వియత్నాంలో శాంతిస్థాపన ప్రయత్నాలలైన ఆయన వెడుతున్నాడు.

రాష్ట్రప్రభుత్వాధీన పరిశ్రమల దీనస్థితి

ప్రభుత్వం ప్రకటించిన వార్షిక సమీక్ష: వెల్లడించిన ఆందోళనకరమైన అంశాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 24

ప్రస్తుతం నడవుతున్న గూడూరు గ్లాసుఫ్యాక్టరీ పరిస్థితి అతి దీనంగా వున్నది.

గత సంవత్సరపు బడ్జెట్ పత్రాల్లో ఇచ్చిన ఒక కర పత్రంలో ప్రత్యేక యంత్ర పరికరం ఒకటి అందినట్లు, దాని ని బడ్జెట్ సంవత్సరములోపని చేయించే ఏర్పాటు చేయబడినట్లూ పేర్కొన బడింది కాని తరువాతి సంవత్సరం బడ్జెట్ పేపర్సులో ఇచ్చిన పత్రాలలో ఆటువంటి యంత్రాల కోసంగోలుకు శాంక్షన్ జరిగినదనీ, దాని ని యేర్పాటు చేసిన తర్వాత, ఉత్పత్తి అయ్యే గాజు పాత్రల పెరుగుదల నీ పేర్కొనబడింది, దీనినిబట్టి తయారీ యంత్ర పరికరం కొనుగోలుఇప్పటికీనిశాంక్షన్ కాలేదన్నమాట.

లాభనష్టాలు చూస్తే వస్తున్నష్టం క్రమంగా పెరుగుతున్నట్లు తేలుతున్నది. 1964 - 65 వ సంవత్సరపు బడ్జెటు అంచనాల ప్రకారము రు 5,860 నష్టం వస్తుందని భావించబడింది, కాని సవరించిన అంచనాలను బట్టి నష్టం రు. 92,129 కు పెరుగుతుందని భావించబడింది, కాని జమా ఖర్చుల లెక్కలప్రకారం వాస్తవ నష్టం రు. 1,27,978 అని తేలింది.

పింగాణీ ఫ్యాక్టరీ

గూడూరు పింగాణీ పరిశ్రమకువచ్చే లాభాలు కాలం గడచిన కొలదీ తగ్గుతున్నాయి. 1957-58 వ సంవత్సరంలో రు. 1.46 లక్షలు లాభము వచ్చింది 1963 - 64 కు ఇది రు. 61,858 కూ, 1964-65 కు రు. 16,958 కి పడిపోయింది.

వారాయణగూడాలోని ప్రభుత్వ పారాయిస్ఫ్యాక్టరీలో లాభాలు కూడా ఇలాగే క్రమంగా తగ్గుతున్నాయి.

రు. 29 58 లక్షల సాలుసరి లాభం 1963 - 64 కు రు 28.93 లక్షలకూ 1964 - 65 కు 21 24 లక్షలకూ తగ్గింది. దీని తోడు గరుకు వుత్పత్తి ఖర్చు క్రమంగా పెరుగుతున్నది. వీటిలో ఉత్పత్తి ఖర్చు లోగడ 84 పైసలు వుండేది; కాని తర్వాత అది 54 పైసలకూ, అటు తర్వాత 62 పైసలకూ పెరిగింది,

యంత్ర భాగాలు కొన్ని పాతబడిపోవటం చేత, ఉత్పత్తి ప్రమాణము కూడా తగ్గిపోతున్నది. ఈ పరిస్థితిని చక్కదిద్దుటకు "ఈ సంవత్సరంకూడా ఏమి చర్యలు తీసికొనబడలేదని" గత సంవత్సరపు రిపోర్టులో పేర్కొనబడింది.

వచ్చే ఆర్థికసంవత్సరంలో ఆశాజనక స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఆర్థికసహాయవ్యవస్థను అత్యధికంగా విస్తరించకుండా జాగ్రత్త పడుతూ దక్షిణోన్నత పరిస్థితుల్ని అరికట్టేందుకు దేశములోని ఆర్థిక సంపత్తులన్నింటినీ సాధ్యమయినంతగా తగినంతగా సమీకరించుకోడమే మార్గమని నేడు పార్లమెంటుకు ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి సమర్పించిన 66-67 ఆర్థిక సర్వే నివేదికలో తెలుపబడింది-

పి- యల్- 480 ద్వారా ఆహార ధాన్యాల దిగుమతి వ్యవహారం డిస్టర్బాలికమయిన ఆర్థిక ప్రణాళికలో భాగంకాదు కాబట్టి బడ్జెట్ స్థోమతను గట్టిపరచవలసిన అవశ్యకత కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు- అదనపు పన్నుల ద్వారా ఆర్థిక సంపత్తి సమీకరణకు అవకాశము గాని అవసరముగాని లేదని నివేదికలో తెలుపబడింది,

అభివృద్ధి ప్రణాళికలు పథకాల ద్వారా లాభము చేకూరే వారిపై పన్నులువిధింపు అవసరమయినప్పటికీ యెక్కువగా ఇప్పటి రేట్లలోనే పన్నులవల్లను సమర్థవంతమయిన నిర్వహణ అధికోత్పత్తులద్వారా ప్రభుత్వ రంగ వ్యవస్థలవల్లను ఆదాయము అధికముగా రాబట్టాలని ప్రతిపాదించారు-

రానున్న ఆర్థిక సంవత్సరములో మామూలుగా ఆశించబడుతున్న వాతావరణ పరిస్థితుల్ని బట్టి అధికాహారోత్పత్తి సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేయబడింది అలాగే ముడిపదార్థాలు, విడిభాగాలు దిగుమతులు కూడా పెరిగే సూచన లున్నాయట. ఆర్థికమయిన క్రమశిక్షణ ద్వారాను, దిగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలు వెదికే కృషివల్లను పారిశ్రామికోత్పత్తులు కూడా త్వరలోనే పెరుగగలవని ఆశించబడింది. అయితే ఎగుమతులకు, అధికోత్పత్తికి గణనీయమయిన ప్రోత్సాహ పథకాల అవశ్యకత హెచ్చుగానే ఉంటుంది.

వర్తమానార్థిక సంవత్సరానికి గాను గత ఆగస్టులో అనుబంధ బడ్జెటు ప్రతిపాదన జరిగినప్పటికీ మొత్తంమీద లోటు ఉండకపోవచ్చునని ఈ నివేదికలో తెలిపారు.

సింహళ ప్రభుత్వంపై కూడా విప్లవ ప్రయత్నం?

కొలంబో, ఫిబ్రవరి 24

సింహళంలో ప్రభుత్వాన్ని కూలదోయడానికి విప్లవ ప్రయత్నాలు జరిగినట్లు సింహళ పత్రికల్లో వెలువడిన వార్తలలో చాలావరకూ నిజమున్నదని నేడు సింహళ పార్లమెంటులో ప్రభుత్వ కాత్కాలికాధిపతి శ్రీ. ఆర్. జయవర్ధన్ తెలిపారు.

సింహళ పత్రికలు సింహళ ప్రభుత్వముపై కుట్రి జరిగినట్లు ప్రకటించాయి.

ఇటువంటి ప్రకటనలు పత్రికలలో ఎలా ప్రచురించబడ్డాయని సభ్యులు అడుగగా వర్గ మత కులవిభేదాలను రెచ్చగొట్టే వార్తలను మాత్రమే నిరోధించాలని పెన్సార్లకు ఆదేశాలివ్వబడ్డాయని శ్రీ జయవర్ధన్ తెలిపారు-

---

భూటాన్‌లో సర్దార్ స్వర్ణసింగ్

తిరువా. ఫిబ్రవరి 24

రెండురోజులపాటు అధికార పర్యటన జరుపుటకు భారతవిదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగు భూటాన్ రాజధాని నగరము నిన్నచేరారు.

భూటాన్ అభివృద్ధి ప్రణాళిక, భారతదేశ ఆర్థికసహాయాన్ని గూర్చి, భారతవిదేశాంగ మంత్రి భూటాన్ రాజు చర్చిస్తారు-

---

స్వర్ణపత్రాల పథకం మరొక మూడు నెలలు పొడిగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

1980 జాతీయరక్షణ స్వర్ణ పత్రాలకు బంగారం విరాళాలు స్వీకరించే గడువును భారత ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది-

ఇప్పుడు స్వర్ణ విరాళాలు 1966 మే 31 వరకూ స్వీకరిస్తారు.

ఇండోనీషియాలో విద్యార్థి విప్లవం

నూతన మంత్రిమండలి 'గెస్టపో' మంత్రిమండలి అని ఆరోపించి నందుకు సుకర్నో నియంతృత్వ ప్రసంగాలు

సింగపూర్, ఫిబ్రవరి 24

ఇండోనీషియాఅధ్యక్షుడు సుకర్నో ఈ వేళతన 100 మందిమంత్రులు గల మంత్రివర్గంలో పునర్నిర్మాణం జరిగి 18మందిని కొత్తగా చేర్చుకొన్నందున వారి ప్రమాణస్వీకార సందర్భంగా మాట్లాడుతూ ఇండోనీషియావిద్యార్థి ఆందోళన కర్తలు ఆరోపిస్తునట్లు తన మంత్రివర్గంగెస్టపో మంత్రివర్గం కాదన్నాడు.

ఇండోనీషియాపరిభాషలో గెస్టపో అంటే కమ్యూనిస్టు ఉద్యమమనిఅర్థం.

సుకర్నో చాల ఉద్రిక్తముగా మాట్లాడుతూ తనమంత్రుల వంకకు తిరిగి "మీరు కమ్యూనిస్టులా? ఇదంతా అర్థంలేని వ్యవహారం. నే నే మి చేయాలో నాకు తెలుసు. ప్రజలు నాకు ఆదేశాలివ్వనక్కరలేదు. విప్లవమంటేనే చాలామందికి తెలియదు. ఈ కొత్త మంత్రిమండలి విప్లవావసరాల దృష్ట్యా ఏర్పాటుయినదే" అన్నాడు. మలేయాను నాశనం చేయడమే కొత్త మంత్రిమండలి లక్ష్యం అనికూడా సుకర్నో ప్రస్తావించాడు.

ఈ కొత్త మంత్రివర్గానికి వ్యతిరేకముగా నేడు జకార్తాలో విద్యార్థులు తీవ్రమయిన ఆందోళన లేవదీశారు. మంత్రుల్ని వారు ప్రమాణ స్వీకారాలకు పోనీకుండా చేయాలనుకున్నారు కాని సుకర్నో వారిలో 14 మందిని హెలికాప్టర్లలో తెప్పించాడు. ప్రమాణస్వీకారం జరుగుతున్న భవనాన్ని విద్యార్థులు ముట్టడించరాగా కాపలా సైన్యం కాల్పులు జరిపి వారిని చెల్లాచెదరుగా గాయపరుస్తూ విద్యార్థుల్ని తరిమివేశారు.

జకార్తాలోనే రెండుమైళ్ళదూరాన జరిగిన మరో ఘర్షణలో తమను నిరోధించిన సైనికులతో 2 వేల మంది విద్యార్థులు పోరాడారు కూడా.

రేడియో జకార్తాద్వారా ప్రసంగిస్తూ సుకర్నో ఇలా ప్రసంగించాడు కూడా-

"నేను సుకర్నో-ఇండోనీషియా ప్రధానిని సాయుధ దళాల సర్వాధిపతిని, మహావిప్లవ నాయకుడనుఒక్క మిల్లిమీటరయినా నేనుచెప్పనంజేయను.మీయువనాయకుడనుకేమిమీరంతా అడుగుజాడల్లోనడవాలని నాఆదేశం."

విప్లవం తర్వాత సిరియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి

బీరట్, ఫిబ్రవరి 24

సిరియా విప్లవంలో 400 మంది చనిపోయినట్లు నేడు జరిగిన ప్రసారంవల్ల తెలియవచ్చింది.

సిరియాలో అతివాదులైన వైమానికాధికారులు లేవనెత్తిన ఆకస్మిక విప్లవమువల్ల రాజధాని డామాస్కస్‌లో గతరాత్రి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రాత్రంతా చెదురు మదురుగా మెషిన్ గన్ కాల్పులు వినపడినాయని సిరియా నుండి వచ్చిన ప్రయాణీకులు వెల్లడించారు.

డామాస్కస్ నుండి సమాచార సంబంధాలు అన్నీ తెగిపోయాయి. విప్లవ ప్రభుత్వం చేస్తున్న రేడియో ప్రకటనలు మినాహించి మరే ఇతర వార్తలు తెలియరావడంలేదు.

నిన్న తీవ్రవాదులైన సైనికాధికారులు సోషలిస్టుబాత్ నాయకుల్ని అరెస్టుచేసి అధికారాన్ని హస్తగతము చేసుకున్న విషయం పాఠకులకువిదితమే అయితే ప్రస్తుతం సైనికాధికారులు, బాత్ నాయకులమధ్య సంప్రదింపులు జరుగుతున్నాయని సిరియాకు ఉత్తర దిశలోవున్న అలెప్పో రేడియో ప్రకటించింది. నాయకులను విడుదలచేయమని కూడా ఈరేడియో కోరింది.

టికెట్లులేనిప్రయాణీకుల ద్వారా 1965 లో 7 లక్షలు ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

రైళ్ళలో పెద్దతరగతి ప్రయాణీకులే చాలామంది టికెట్లులేకుండా ప్రయాణాలుచేస్తున్నారని నేడురాజ్యసభలోసహాయమంత్రి డా॥రాంసుభాగ్ సింగ్ అన్నారు-

1965 లో టికెట్లులేని ప్రయాణీకుల వద్దనుండి 7.04 లక్షలు, అలారము గొలుసులాగిన నేరాలకై రు.4848లు వసూలైనట్లనాయన వెల్లడించారు. టికెట్లులేని ప్రయాణీకులసంఖ్య 1882417 ఉందనీ వారిలో 40814 మందికి రైలుశిక్షవిధించారనీ వీరిలో ఎక్కువమంది పశ్చిమరైల్వేలో పట్టుబడ్డారనీ డా॥రాంసుభాగ్ సింగ్ అన్నారు-

---

లిప్‌స్టిక్‌లలో స్వయం సమృద్ధి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

దేశములో "లిప్‌స్టిక్"ల ఉత్పత్తి కావలసినంతగాఉన్నట్లు నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీమనుభాయిషా తెలియజేశారు- లిప్‌స్టిక్‌ల దిగుమతుల్ని గురించి కొందరుసభ్యులు ఆందోళన వ్యక్తపరిచిన సందర్భంగాఈవిషయం తెలుపబడింది విదేశీ పటేనటులకు అవసరమయ్యే ప్రత్యేక తరహా లిప్‌స్టిక్‌లను మునుపు దిగుమతిచేసుకొనేవారమనీ కాని ఇప్పుడు అవసరమైతే లిప్‌స్టిక్‌లను ఎగుమతి చేయగలమనీ శ్రీ షా తెలిపారు-

రాజ్యసభ ఈసాయంత్రము 8-15 కు సమావేశమైనప్పుడు రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంగా శాలిచెట్ మంత్రి లెవ్వరూ హాజరుగాలేనందున 15నిమిషాలు వాయిదాపడింది.

కలరాఇంజక్షన్లు వికటించి సల్లంపల్లి బాలురు మృతి

బెల్లంపల్లి సంక్షేమకేంద్రములో దుర్ఘటన

బెల్లంపల్లి, ఫిబ్రవరి 24

ఆదిలాబాదు జిల్లా బెల్లంపల్లిలోని సంక్షేమకేంద్రంలో నేడు కలరానిరోధక ఇంజక్షనులు ఇవ్వబడిన కొన్ని నిమిషాల్లోనే నల్గురు బాలురు చనిపోయారు

సింగరేణి కార్మికుని కార్మికులకు చెందిన 86 మంది పిల్లలకు ఈ కేంద్రములో నేడు ఈ టీకాలు (ఇంజక్షనులు) ఇచ్చారు. వీరిలో 26 మందికి నిమిషాలమీద విరేచనాలు ప్రారంభమైంది- వారిని ఆసుపత్రికి చేర్చుతుండగానే దారిలో నల్గురు పిల్లలు చనిపోయారు- మిగిలిన 21 మంది ఆసుపత్రిలో కోలుకుంటున్నారు-

వన్యమృగాల ఎగుమతి తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

1964-65లో మనదేశంనుండి విదేశాలకు కొతులు, ఇతర వన్యమృగాల ఎగుమతి కొంత తగ్గింది- 63 64 లో కోతుల ఎగుమతివల్ల 84 55 లక్షలు దేకూరగా 64-65లో 22.41 లక్షలే లభించాయి- ఏనుగులు, పులులు, మున్నగు వాటి ఎగుమతికూడాతగ్గింది.

అమెరికా, బ్రిటన్, రష్యాలతో పాటు కనీసం 15దేశాలు మన దేశము నుండి వన్యమృగాల్ని దిగుమతి చేసుకొంటున్నాయి-

---

పెకింగ్‌లో ఘానా ప్రెసిడెంట్ క్వామే నుక్రుమా

పెకింగ్, ఫిబ్రవరి 24

ఘానాలో చెలరేగిన సైనిక విప్లవం సంగతి తనకు అప్పటికి తెలియనందున ఘానా ప్రెసిడెంట్ క్వామే నుక్రుమా చేడు నవ్వుతూ ఉల్లాసంగా పెకింగ్ విమానాశ్రయంలో విమానం దిగి చైనానాయకుల స్వాగతాన్ని అందుకున్నారు.

చైనా వారిపబ్లిక్ చైర్మన్ లియోషావో చీ ప్రధాని చౌఎన్ లై ఆయనకు అధికార లాంఛనాలతో స్వాగతంఇచ్చారు. 21 శతఘ్నులు ఆయన రాకను ఆహ్వానించాయి.

నుక్రుమా విమానాశ్రయంనుండి ప్రభుత్వ అతిథి భవనానికి చేరుకున్న ఒక గంటతర్వాత పెకింగులోని విదేశీ రాయబారులకు, విదేశీ పత్రికా విలేకరులకు ఘానా సైనికవిప్లవం వార్తలు తెలిసాయి.

శాంతియుతంగా నాగ సమస్యా పరిష్కారం

జరుగకపోతే నాగాలు చైనా సాయం పొందగలరని శ్రీ జయప్రకాశ్ హెచ్చరిక

రాంచీ, ఫిబ్ర 24

అజ్ఞాత నాగాలకూ, ప్రభుత్వానికి మధ్యలో జరుగనున్న చర్చలవల్ల నాగా సమస్య శాంతియుతంగా పరిష్కారము కాగలదన్న ఆశాభావాన్ని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ వ్యక్తం చేశారు.

శాంతినిందల్లా ఉభయపక్షాలమధ్య సామరస్యమని చెబుతూ సమస్య శాంతియుతంగా పరిష్కరించకపోతే తమ ఆశయ సాధనకు నాగాలు చైనా వారి సహాయాన్నిపొందే అవకాశముంటుందని హెచ్చరించారు-

నాగాలలో రెండు వర్గాలవారున్నారనీ, వారిలో ఒకవర్గమువారు భారతదేశం తర్వాతగంగానాగాలాండు ఉండాలని మరొక వర్గంవారు భారతదేశంతో సంబంధంలేకుండా స్వతంత్ర నాగాలాండ్ కావాలనీ దీనిని హింసాపూర్వకంగానైనా సాధించదలచుకున్నారనీ సర్వోదయ నాయకులు వివరించారు.

నాగాలు తిరుగుబాటు చేయుటకు కారణం లేకపోలేదని వారిని భారతీయులుగా చేయుటకు వాత్సల్యాన్ని, ప్రేమనూ ప్రదర్శించాలిగాని తుపాకి గుండ్లు ప్రయోగించకూడదని శ్రీ జయప్రకాశ్ అన్నారు-

స్వతంత్ర నాగాలాండ్ కావాలని కోరే వారివద్ద అధునాతన మారణాయుధాలున్నాయనీ, అయినప్పటికీ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుటకు మనం ప్రయత్నించాలనీ చెప్పారు-

హైద్రాబాద్, వరంగల్ పిలుపు

మీ బాధల నివారణ కొరకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అతీర్ల వ్యాధులు, నెత్తురు నెడిపోవట, తోడకాళ్లు, బుర్రదగ్గు, ఉబ్బసము, హిస్టీరియా, అతి మూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు మార్చి 1వ తేది సాయం 4-00 నుండి 7-00 గం॥ వరకు. మార్చి 2వ తేది: ఉ॥ 7-30 నుండి 1-00 గం॥ సాయం 4-00 నుండి 7-00 వరకు నాజ్ మహల్ హోటల్, బేగంపేట్ రోడ్ (ఫోన్: 85591)

వరంగల్ మార్చి 3వ తేది. ఉ॥ 7-30 నుండి సాయం 1-00 గం॥ వరకు హోటల్ జగన్ లోడ్జింగ్, స్టేషన్ రోడ్ (ఫోన్: 312)

పై సమయములు గమనించి వారి సంప్రదింపండి.

నిరీక్షణం తప్పుకుండుటకు వీరు విమానములో ప్రయాణం చేయుదురు.

KALPA PHARMACY.
Navratna Chowk,
Adarsh Nagar,
JULLUNDUR CITY,
(East Punjab)

16వ సంయుక్త వారం

నేడే చూడండి!

అద్భుత అపజయాల పరిశోధక చిత్రం.
వజ్రోత్సవ మధుసూదనరావు
గ్రాండ్ తొమ్మిదేళ్ళ కృష్ణముర్తి

సాగర్-హైద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

20వ వారం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(అన్నుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: సంగీతం:
రాజానవాతే శంకర్ కైకిషన్

నౌరంగ్-హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రకాశ్ అమర్ చాయా
గుల్బర్గా జాల్నా

శారద-హాండేడి

—విజయ రిలీజ్

చాంద్ర పత్రావను సం॥
ఫాల్గుణ శుద్ధ పంచమి
రా 2-37 అశ్విని రా 2-25
రావ 10-4 మొ: 11-48 వరకు
(శాలివాహన శకము : 6-12-1887)
25-2-1966 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 ఫిబ్రవరి 1966 శుక్రవారం

అమెరికా ఉపాధ్యక్షునితో చర్చలు

—(o)—

ఇటీవల అమెరికా ఉపాధ్యక్షుడు మిస్టర్ హంఫ్రీ ఢిల్లీకి వచ్చి భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో జరిపిన చర్చల మీద, యీ చర్చలు జరుగక ముందు - జరిగిన తరువాత, కొన్ని విపరీతమైన ఊహాగానాలు చెలరేగినవి. ప్రధానించి అమెరికా పత్రికలలో యీ ఊహాగానాలు మరింత యెక్కువగా వ్రాయబడినవని చెప్పవలెను. మొన్న ఢిల్లీకి వచ్చినప్పుడు అమెరికా ఉపాధ్యక్షుడు మిస్టర్ హంఫ్రీ ప్రకటించిన మాటలు కూడ కొన్నట్టిదనీ; వియత్‌నామ్ విషయములో భారతదేశము అమెరికాను బలపరచడానికి అంగీకరించిన తరువాతనే యీ సహాయము ప్రకటించబడినదని. మరికొన్ని నిబంధనలను గూడ భారతదేశము అంగీకరించినదని యీ వదంతుల వార్తల సారాంశము. ఇటువంటి వార్తలు సాధారణంగా ప్రియులైన భారత ప్రజలకు అందోళన కలిగించడములో ఆశ్చర్యము లేదు. అయితే మొన్న పార్లమెంటు ఉభయసభలలోను యీ విషయాలను గురించి ఒక ప్రకటన గానించుచు యీ వార్తలు కేవలము ఊహాగానాలనీ, వీటిలో యెంత మాత్రము నిజములేదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టము గావించినది.

రాజ్యసభలో మరికొన్ని ప్రశ్నలకు సమాధానము లిచ్చుచు యీ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని శ్రీమతి ఇందిరా గాంధి వెల్లడించినది. ఇటీవల అమెరికా ఉపాధ్యక్షుడు మిస్టర్ హంఫ్రీ ఢిల్లీకి వచ్చినప్పుడు, అమెరికా మన దేశానికిచ్చెడి సహాయము విషయములో యెటువంటి షరతులను విధించలేదని, వాలుగవ పంచవర్ష ప్రణాళికకు అమెరికా యిచ్చెడి ఆర్థిక సహాయాన్ని గురించి శ్రీమతి ఇందిరా గాంధి అమెరికాను సందర్శించినప్పుడు అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్ చర్చించగలడని గూడ మిస్టర్ హంఫ్రీ సూచించినట్లు శ్రీమతి గాంధి ప్రకటనవలన విదితమగుచున్నది. వియత్‌నామ్ విషయములో మన సహాయాన్ని మిస్టర్ హంఫ్రీ అర్థించినాడని, యిది భారత-అమెరికా దేశాల మధ్య సంబంధాలను మెరుగు పరచగలదని గూడ ఆయన అభిప్రాయపడినాడని, కాని అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అధ్యక్ష దేశముగా, అలీన దేశముగా భారతదేశపు వైఖరిని వివరించిన తరువాత మిస్టర్ హంఫ్రీ భారతదేశపు విధానాన్ని హర్షించినాడని శ్రీమతి గాంధి పార్లమెంటులో ప్రకటించినది.

భారతదేశపు వియత్‌నామ్ విధానమువలన అమెరికా నుండి యెటువంటి బెదిరింపులు రాలేదని గూడ శ్రీమతి గాంధి స్పష్టము కావించినది. మొత్తము మీద అమెరికా మన దేశపు వైఖరిని, విధానాలను, మన సమస్యలను సానుభూతితోను, వివేకముతోను అర్థము చేసుకొంటున్న సూచనలు కనుపించుచున్నవి. ఇటీవల భారత-పాకిస్తాన్ దేశాలను సందర్శించిన తరువాత యీ రెండు దేశాలకు కమ్యూనిస్టు చైనా వలన ప్రమాదముకలదని, యీ ప్రమాదాన్ని యీ రెండు దేశాలు గుర్తించినవని మిస్టర్ హంఫ్రీ చేసిన ప్రకటనను పాక్ విదేశాంగ మంత్రి భుట్టో వెంటనే ఖండించినాడు; చైనా వలన ప్రమాదము లేదట. భుట్టో చేసిన యీ ప్రకటనను అమెరికా జాగ్రత్తగా గమనించవలసియుండును. ఈ రోజు ప్రపంచములో కమ్యూనిస్టు చైనాను ప్రమాదముగా భావించనిది పాకిస్తాన్ ఒక్కటే! ప్రజాస్వామ్యములో పరిగాఢ విశ్వాసమున్న రెండు ముఖ్యమైన దేశాలు అమెరికా భారతదేశాలు. అందువలన ప్రపంచములో ప్రత్యేకించి ఆసియాలో ప్రజాస్వామ్య పరిరక్షణకొరకు అమెరికా మన దేశానికి సంపూర్ణ సహకారము నీయవలసియుండును. .....

కంభంచెరువు రిపేరుకు శ్రీ బాలిరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 24

అధికోన్నతి చేయవలసిన దృష్ట్యా కర్నూలులోని కంభం చెరువును వెంటనే మరమ్మతు చేయించాలని పల్లికొండ చీఫ్ ఇంజనీరును కలుసుకొని రైతు కాంగ్రెసు కన్వీనరు శ్రీ బాలిరెడ్డి విజ్ఞప్తి చేశారు. జాయింట్ కన్వీనరు శ్రీ వైజిపాల్ రెడ్డి కూడా వీరితో చీఫ్ ఇంజనీరును కలుసుకొన్నారు. ....—

భారత్-హంగరీలమధ్య శాస్త్ర విజ్ఞాన సహకారంపై ఒప్పందం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 24

భారత్-హంగరీ దేశాల మధ్య రెండు సంవత్సరాల కార్యక్రమము ప్రకారముగా శాస్త్రవిజ్ఞానములో సహకారం ఇచ్చిపుచ్చుకునే ఒప్పందముపై నేడు సంతకాలు అయినాయి.

ఈ ఒప్పందము ననుసరించి ఉభయ దేశాలు శాస్త్రవేత్తలను, సాంకేతిక గ్రంథాలను, శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఫిల్ములు మొదలైనవాటిని పరస్పరం చేసుకుంటాయి.

ఈ రోజు కేంద్ర విద్యామంత్రి గదిలో ఈ ఒప్పందముపై భారత విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా, హంగరీ తరపున డా॥ ఎం॥ దారోస్తా సంతకాలు చేశారు. ---—

హిట్లర్ పోకడలను అనుసరిస్తున్న చైనా

కిన్యా పత్రిక తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ప్రపంచ వ్యవహారాలలో చైనా వారి 'పేర్పరితనం లేని రాజనీతి'ని కిన్యాలో 'సండే నేషన్' పత్రిక తీవ్రముగా విమర్శించింది. "చైనానుచుట్టుముట దానికి' సోవియట్ రష్యా ఇవాన్, అమెరికా, భారతదేశాలు "కుట్ర పన్ను తున్నాయని" చైనాలోని "రెడ్ ఫ్లాగ్" పత్రిక చేసిన ఆరోపణ పేర్కొంటూ ఈ పత్రిక ఒకసంపాదకీయం ప్రచురించింది. "హిట్లర్ పోకడల అనుకరణ' అన్న శీర్షికలో వ్రాయబడిన ఈ సంపాదకీయంలో ఈవిధంగా వుంది. "ముప్పై ఏళ్ళ క్రిందట హిట్లర్ ఐరోపారాజ్యాలు తనను చుట్టుముట్టుతున్నాయన్న సాకు చెప్పి, ఆరాజ్యాలపై తాను జరిపిన దురాక్రమణను సమర్థించాడు. అంతకుముందు కైసర్ విల్ హెల్మ్ కూడా ఇదే సాకు చెప్పి ప్రథమ ప్రపంచ సంగ్రామాన్ని ప్రారంభించాడు.

"దురాక్రమణ దారులుచరిత్రవలన ఎటువంటి గుణపాఠాలు నేర్చుకున్నట్లులేదని" ఈ పత్రిక వ్రాసింది. 'అతి గర్వంతో ఇతర ప్రజలంటే నిర్లక్ష్య భావంతో మాట్లాడైనియులు. తమ సైనిక శక్తిమీద మితిమీరిన నమ్మకం పెట్టుకొని ఇష్టమొచ్చినట్టు దురాక్రమణ చర్యలు జరిపి, దురాక్రమణలకు ఆర్థిక సహాయంచేసి, ప్రపంచాన్నంతా అయించగఖమని తలస్తున్నట్టున్నారని ఈ పత్రిక వాఖ్యానించింది.

బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ డేవిడ్ స్కాట్ ఇతని సతీమణి ఈనెల 22వ హైదరాబాద్‌కు రాగా బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల డైరెక్టర్ శ్రీ టి. రామచంద్రరావు స్వాగతము చెప్పారు

గ్రంథాలయాల అభివృద్ధికి నూతన పథకం

మద్రాసు, ఫిబ్రవరి 24

హైదరాబాద్, కడప జిల్లాలోని గ్రంథాలయాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చి తరాత క్రమముగా మిగతా రాష్ట్రాలకుకూడా విస్తరించే ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వము చేపట్టవలని గత ఆదివారంనాడు ఇక్కడ జరిగిన విలేకరులతో ముచ్చటిస్తూ పబ్లిక్ లైబ్రరీ డైరెక్టరు శ్రీ కె. రాఘవరెడ్డి వెల్లడించారు.

హైదరాబాదులోని గ్రంథాలయాల వ్యవస్థను యునెస్కో నిపుణులు పరిశీలించారు. గ్రంథాలయాల అభివృద్ధికి గాను ఉస్మానియా విశ్వవిద్యాలయములో 75 మంది లైబ్రేరియన్‌లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ పద్ధతినే మిగతా రాష్ట్రాలుకూడా అనుసరించనున్నాయని యన వివరించారు.

మాతన పథకము క్రింద ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని గ్రంథాలయాలను అభివృద్ధి పరచే నిమిత్తము వాటికు ఉపసంఘాలను నియమిస్తుంది ఈ ఉపసంఘాలు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషలలోని గ్రంథాలను ఈ గ్రంథాలయాలలో ఎన్నుకొని సిఫార్సు చేయగలవని, వాటిలో శాస్త్రీయ, సాంకేతిక గ్రంథాలుకూడా ఉండగలవని శ్రీరామచంద్రరావు చెప్పారు.

ప్రతి రాష్ట్రంలో కేంద్ర విశ్వవిద్యాలయం

విద్యా వ్యవహారాల విచారణ సంఘం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ప్రతి రాష్ట్రంలోనూ ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలన్న ప్రతిపాదనను విద్యా వ్యవహారాల విచారణ సంఘం పరిశీలిస్తోందని కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా లోకసభలో శ్రీ సర్దార్ వీర్ శాస్త్రి ప్రశ్నకు సమాధానంచెప్పారు.

నాగాలాండ్ లోతప్ప తక్కిన రాష్ట్రాలన్నిటిలోనూ కనీసం ఒక విశ్వవిద్యాలయం వుందనీ, అందువల్ల చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో యిందుకు సంబంధించి పథకం రూపొందించే ప్రశ్నలేదని కూడా మంత్రి అన్నారు.

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం విశ్వవిద్యాలయ సమోనా బిల్లుదేనీ రూపొందించలేకనీ, అయితే కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ విశ్వవిద్యాలయాల సమోనా చట్టంగురించి నివేదిక అందచేసే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించడం జరిగిందనీ ఈవేళ లోకసభలో మరో ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రి తెలియజేశారు. అవసరమైన చర్య తీసుకునే నిమిత్తం ఈ నివేదికను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరిగిందనీ, కేంద్ర విశ్వవిద్యాలయాల చట్టాలు సవరించేటప్పుడు అవసరమైన అయా సందర్భాలలో సంఘం సిఫార్సుల దృష్టిలో ఉంచుకొన్నారనీ, ఇక ముందుకూడా ఇటువంటి సందర్భాలలో ఈ సిఫార్సులను దృష్టిలో ఉంచుకోవడం జరుగుతుందనీ కేంద్ర మంత్రి తెలియజేశారు.

స్త్రీల పాలిటెక్నిక్ సంస్థలు

ఇప్పుడు దేశంలో 17 స్త్రీల పాలిటెక్నిక్ సంస్థలు ఉన్నాయి. వీటిలో చెరోమూడు కేరళ, మద్రాసు రాష్ట్రాలలోనూ, చెరో రెండు ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలోనూ, తలా ఒకటి పంజాబ్, ఢిల్లీ గుజరాత్, మధ్యప్రదేశ్, పంజాబు ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోనూ ఉన్నాయి.

లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్ర విద్యా మంత్రి, సమాచారం తెలియచేశారు.

విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్ సంస్థలలో స్త్రీలకోసం ప్రత్యేకంగా మూడు డిప్లొమా తరగతులను ఏర్పాటు చేయాలన్న అభిగడ్ ముస్లిం విశ్వవిద్యాలయం ప్రతిపాదన పరిశీలనలో వుందనికూడా మంత్రి తెలియజేశారు.

చైనా యుద్ధోన్మాదంలోని ఆంతర్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

తన సరిహద్దు ప్రాంతాలకు సైన్యాలను నడిపించడం, ప్రముఖ నగరాలను ఖాళీ చేయించి విమాన దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారంచేయడం మొదలయిన చర్యలనుఅమలుజరిపి చైనా ప్రభుత్వం యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. ముఖ్యంగా చైనాదక్షిణ ప్రాంతంలో కందళాలు తవ్వడం, విమానదాడిరక్షణ కేంద్రాలను నెలకొల్పడం జోరుగా సాగింది.

చైనా రక్షణమంత్రి మార్షల్ లిన్ పియావో రచించిన 20 వేల మాటలు గల ఒకపెద్ద వ్యాసాన్ని చైనాలోని పత్రికలన్నీ ప్రచురించాయి. దానితో ఈయుద్ధవాతావరణం పరాకాష్ఠనందుకొన్నది. ఆ వ్యాసం విదేశాంగ విధానాన్ని వివరిస్తున్న ప్రముఖ ప్రకటనగా పరిగణించబడింది. ఆవ్యాసంలోఆయన అమెరికా, పశ్చిమ యూరోపు దేశాలపై విపరీతమైన ఆగ్రహావేశాలు వెలిబుచ్చారు. అమెరికా, పశ్చిమ యూరోపు దేశాలను అణచివేయడానికి ఆసియా, ఆఫ్రికా దేశాలు, లాటిన్ అమెరికా దేశాలు కలిసిరావాలని ఆయనహితవు పరిపారు. శత్రువుల జాడలను కనిపెడుతూ ఉండాలని చైనా వాయకులు లోగడ అనేకసార్లు హెచ్చరించారు. 1966 జనవరి 24న, చైనా ప్రజా విమోచన సైన్యం డైరెక్టర్ హెచ్ యోమా అమెరికాసామ్రాజ్యవాదులు త్వరలో భారీ యెత్తు ప్రారంభించనున్న దురాక్రమణకాండను, అన్ని రంగాలలోను ప్రతిఘటించడానికి సన్నద్ధం కావాలని హెచ్చరించారు.

చైనా ఇట్టియుద్ధవాతావరణాన్ని సృష్టించడంలోగల ఆంతర్యం ఏమిటి? పదహారు సంవత్సరాల మావో పరిపాలనలో విప్లవం స్వేచ్ఛలపట్ల ప్రజల ఉత్సాహం పూర్తిగా సన్నగిల్లిందని ఇటీవల గంభీర ప్రకటనల ద్వారా తమ ప్రజలను తృప్తిపరచడానికి నాయకులు ప్రయత్నిస్తున్నారని చైనా నాయకుల తత్వాలనెరిగిన పరిశీలకులు అంటున్నారు.

కాంటన్‌లో కీలక స్థానాలలో విమాన విధ్వంసకశతఘ్నులను సిద్ధంగా ఉంచారనీ, పౌర రక్షణ చిహ్నాలు భారీ యెత్తున కొనసాగుతున్నాయనీ చైనానుంచి తిరిగివచ్చిన యాత్రికులు చెప్పినట్లు కిందటిజూన్‌లో హాంకాంగ్ నుంచి వార్తలు వెలువడినాయి.

ఈ దురాక్రమణ దారులను ప్రతిఘటించవలసివస్తుందన్న భయమేకాకుండా కారణం తమ దేశానికి యితర దేశం నుంచి త్వరలోనే ప్రమాదం సంభవించగలదని తమ70కోట్ల ప్రజలనునమ్మిస్తే తమపట్ల ప్రజలకుగల అసంతృప్తిలోనిగిపోతుందని చైనానాయకులు విశ్వసిస్తున్నారు. .....

కెన్యా పురపాలక సంఘాల నాయకుల భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

నైరోబీ మేయర్ ఆల్డర్‌మన్ ఛార్లెస్ డబ్ల్యు. రూబియా పురపాలక సంఘాల నాయకులు మరిద్దరు, రేపు నైరోబీనుంచి న్యూఢిల్లీ వస్తున్నారు 1965-66 కు కెన్యా, భారతదేశాలు యేర్పాటుచేసుకొనిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమం క్రింద, వీరు, భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, ఈ దేశం వస్తున్నారు.

ఈ దేశంలో వీరు బొంబాయి, బారంగాబాద్, ఆగ్రా, కలకత్తా, మద్రాసు, హైదరాబాదు మొదలైన నగరాలను దర్శిస్తారు.

మార్చి 14న వీరు హైదరాబాదు వస్తారు. హైదరాబాదులో రెండు రోజులుంటారు.

రోడ్డు రవాణానిర్వహణ పరిస్థితులపైపరిశీలన

శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షతన

పారిశ్రామిక వ్యవహారాల సంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

రోడ్డు రవాణాకు సంబంధించి పర్యాప్తైన పారిశ్రామిక వ్యవహారాల సంఘ ప్రథమసమావేశం న్యూఢిల్లీలో రేపు జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి కల్పన, పునరావాస కల్పనశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. రోడ్డు రవాణా నిర్వహణ పరిస్థితులను గురించి, వివిధ చట్టాలు అమలుపరచడం గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. కార్మికుల జీతభత్యాల స్కేళ్లు, పనిగంటలు, పరిశ్రమ సామర్థ్యం, ఒకటి కంటె ఎక్కువరాష్ట్రాలలో మోటారు రవాణా సంస్థలను రిజిస్టరు చేసుకోవడం సౌకర్యంవంటి అనేక ఇతర విషయాలపై కూడా ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయి. ----

కమ్యూనిస్టు చైనాను యుద్ధంలోకిలాగబోము

యు. ఎస్. అధ్యక్షులు జాన్సన్

ప్రకటన

న్యూయార్కు, ఫిబ్రవరి 24

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిస్టు చైనా యుద్ధములోకి దిగేలా యునైటెడ్ స్టేట్సు ఎప్పుడూ ప్రవర్తించబోదని ప్రసిడెంట్ జాన్సన్ గతరాత్రి ప్రకటించారు.

వియత్‌నామ్‌లో యునైటెడ్ స్టేట్సు గుడ్డిగా యుద్ధాన్ని విస్తరించనిప్పటికి యుద్ధవిస్తరణను ఏమాత్రమూ కోరడము లేదని గతరాత్రి జాన్సన్ ప్రకటించారు.

దక్షిణ వియత్‌నామ్ ప్రజల అభీష్టానికి వ్యతిరేకముగా వారిపై ఏకపక్షముగా యునైటెడ్ స్టేట్సు యుద్ధాన్ని విస్తరించబోదని స్వేచ్ఛాయత ఎన్నికలకు కట్టుబడి ఉన్నదని అన్నారు. విజ్ఞతతో పట్టుదలతోయునైటెడ్ స్టేట్స్ కమ్యూనిస్టు దురాక్రమణ నెదుర్కొన గలదన్నారు. ——

కీసర జాతర

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం

హైదరాబాదు, ఫిబ్రవరి 24

కీసర జాతర జనప్రదముగా ముగిసింది ఉత్సవ సందర్భములో జరిగిన సాంస్కృతిక పోటీలలో నెగ్గిన వారికి జిల్లా కలెక్టరు శ్రీ వాసుదేవరావు బహుమతులు పంచారు.

జాతరకు వచ్చిన యాత్రికులకు తగిన సౌకర్యములు కలుగజేసిన మేడిచల్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ వెంకటామారెడ్డి కృషిని కలెక్టరు ప్రశంసించారు.

ఆటల పోటీలలో గెలుపొందిన వారికి డా॥ లక్ష్మీనరసయ్య బహుమతులు పంచారు. పనిముట్ల ప్రదర్శనములో ఉత్తమ శిక్షణగా ఎన్నికైన వారి తలిదండ్రులకు సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ సదాలక్ష్మి బహుమతులిచ్చారు

సమాచార శాఖా మంత్రి శ్రీగురుమూర్తి కూడాసభలో ఉపన్యసించారు. ... —

కార్యాలయం మార్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 24

ఇంతవరకు హైదరాబాద్ - 36 మలకపేటలోగల సర్వేడివిజన్ నెం. 1 (ఆర్-ఎ) రోడ్లు, భవనాలకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఫిబ్రవరి 15 నుండి బేగంపేట, హైదరాబాద్-16 లో గల నీలాంరాం భోపాల్ భవనంలోకి మార్చబడింది.

అత్యవసర పరిస్థితిని తొలగించాలి

పార్లమెంటు సభ్యుల వాదాన్ని బలపరచుతూ 60 మంది సుప్రీంకోర్టు న్యాయవాదుల ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

అత్యవసర పరిస్థితిని తొలగించాలని 60 మంది సుప్రీంకోర్టున్యాయవాదులు ఒక పత్రికా ప్రకటనలో కోరారు

1962 అక్టోబరు మాసములో ప్రకటించబడిన అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని పార్లమెంటులో సభ్యులు వ్యక్తంచేసిన అభిప్రాయాన్ని తాము బలపరచుతున్నట్లు వీరుతెల్పారు అత్యవసర పరిస్థితిపేర విపరీతాధికారాలను ప్రభుత్వం చేలాయించటం ప్రజాస్వామిక జీవిత విధానానికే విఘాతకారని వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ప్రజాతంత్ర రిపబ్లిక్ రాజ్యాంగబద్ధమయిన నియంతృత్వంగా మారకుండా చూచుట వ్యక్తి స్వేచ్ఛను ప్రేమించే ప్రతిపౌరుని కర్తవ్యమని వీరన్నారు.

భూగర్భ జలనిధుల వినియోగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయము మరియు భూగర్భ జలనిధుల పరిశీలనకు అవసరమైన సాంకేతిక నిబ్బందికితర్ఫీదు నివ్వ నిశ్చయించింది.

మైనరు ఇరిగేషన్ పథకాలకు భూగర్భ జలనిధులను వినియోగించేట్లు చేయుటకు ప్రభుత్వం తగు కృషి తీసుకొంటున్నది.

ప్రతిరాష్ట్రంలోను రాష్ట్రప్రభుత్వం కొందరు ఉద్యోగులను ఎన్నిక చేసి, వారికి ఈ సాంకేతిక విధానములో తొమ్మిది వారాల పాటు తర్ఫీదును ఇస్తారు.

కృష్ణాజిల్లాలో 15 మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టుల ఏర్పాటు

మచిలీపట్నం, ఫిబ్రవరి 24

కృష్ణాజిల్లాలో మార్చి మొదటితేదీ నుండి 15 మున్సిఫ్ మేజిస్ట్రేటుకోర్టులు పనిచేయుట ప్రారంభిస్తాయి. వీటిలో అరు విజయవాడలోనూ, రెండు గుడివాడలోనూ, రెండు మచిలీపట్నములోనూ, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు, కైకలూరు, దివి, గన్నవరం తాలూకాలలో ఒకొక్కటి ఏర్పాటవుతాయి.

అడిషనల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులు ఫిబ్రవరి 28వ తేదీన రద్దవుతున్నాయి. తత్ఫలితంగా వీటి ఏర్పాటు జరిగింది.

జిల్లాలో మూడు సబ్ కోర్టులు ఉంటాయి. దివి, బందరు, కైకలూరు తాలూకాలలోని మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులు బందరులో ఉండే సబ్ కోర్టు ఆధీనంలో ఉంటాయి. గుడివాడ, మైలవరం తిరువూరు తాలూకాలలోని కోర్టులు గుడివాడలోని సబ్ కోర్టుక్రింద ఉంటాయి. విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట, గన్నవరం తాలూకాలలోని కోర్టులు విజయవాడలోని సబ్ కోర్టు క్రింద ఉంటాయి.

—

"సుబా" కాబినెట్ సబ్ కమిటీ నియామకం

కొత్తఢిల్లీ ఫిబ్రవరి 24

పంజాబ్ మహా సమస్యపై తగు సూచనలుచేయుటకు హోం మంత్రి శ్రీ నందా అధ్యక్షతన నలుగురు సభ్యులుగల కాబినెట్ సబ్ కమిటీ నియమించబడింది.

ఈ కమిటీలో శ్రీ నందాతో, శ్రీయుతులు చ్యవన్, జగజీవన్‌రాం, సంజీవరెడ్డి వున్నారు.

+....

హైదరాబాదు పోలీసు కమిషనరుగా శ్రీ కె. ఎల్. రెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 24

ఈ నెల 21వ తేదీ సోమవారం నాడు శ్రీ కె ఎల్. రెడ్డి హైదరాబాదులో పోలీసు కమిషనరుగా అధికారం స్వీకరించారు.

హైదరాబాదులో పోలీసు కమిషనరుగా ఇంతకుముందు పనిచేసిన శ్రీ ఎస్ జి కె రెడ్డిని భారత ప్రభుత్వం అమెరికాలో జరిగే కమ్యూనికేషన్ల పద్ధతిని పరిశీలించటానికి, డెప్యుటేషన్ మీద పంపుతున్నది. అమెరికాలో ఈయన ఆరునెలలు వుంటారు.

పోలీసుల కమిషనరుగా కొత్తగా నియమితులైన శ్రీ కె. ఎల్. రెడ్డి, ఇటువంటి పద్ధతి క్రిందనే, అమెరికా వెళ్ళివచ్చారు. అమెరికానుంచి తిరిగివచ్చిన తర్వాత ఈయనను న్యూఢిల్లీలో తంతి, తపాలాశాఖ కోర్టులో నియమించారు. అక్కడనుంచి ఇప్పుడు హైదరాబాదుకు పోలీసుల కమిషనరుగా బదలీచేశారు.

జపాను, భారత అధికారుల సమాలోచనలు

మార్చి 8, 4 తేదీలలో జరుగనున్నట్లు ప్రకటన

టోకియో, ఫిబ్రవరి 24

మార్చి 3,4 తేదీలలో జపాన్ విదేశ వ్యవహారాల శాఖ ఉద్యోగులు భారత ప్రభుత్వోద్యోగులూ ఢిల్లీలో సమావేశము కానున్నారు ఈ సమావేశంలో అణు శాస్త్ర విషయాలకు అత్యంత ప్రాధాన్యమీయబడుతుందని భావించబడుతున్నది.

సమావేశంలో అంతర్జాతీయ పరిస్థితులు చర్చించబడుతాయని జపాను ప్రభుత్వాధికారులు అంటున్నారు. ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర వివరాలకూ సమావేశానికి సంబంధం లేదనీ, అవి విడిగా చర్చించబడుతాయనీ అన్నారు.

